09.05_Thur-Tharanam 1-8.qxd 5/8/2024 8:32 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
గురువారం మే09 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువువైశాఖ మాసం - శుక్ల పక్షంతిథి:పాడ్యమి ఉ7.09 వరకువారం:గురువారం(బృహస్పతివాసరే ) నక్షత్రం:కృత్తిక మ1.06 వరకుయోగం:శోభన సాయ4.05 వరకుకరణం:బవ ఉ7.09 వరక తదుపరి బాలువ సా6.27 వరకువర్జ్యం:తె4.45నుండిదుర్ముహూర్తము:ఉ9.48 - 10.39 మ2.53 - 3.44అమృతకాలం:ఉ10.47 - 12.20
రాహుకాలం:మ1.30 - 3.00
యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 212 వైఎస్ఆర్/కడప గురువారం 09 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 212 YSR/KADAPA Thursday, 09 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైంది:

### ప్రధాని మోదీ

వేములవాడ: మే 08. (తరణం బ్యూరో)ఇప్పటి వరకు మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా, ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని చెప్పారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందన్నారు. ఇక్కడ ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని వ్యాఖ్యానించారు. సభ ప్రారంభానికి ముందు శ్రీరాజరాజేశ్వరస్వామిని మోదీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.''దక్షిణ కాశీ భగవానుడు శ్రీరాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే వచ్చాను. మీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చాం. ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటున్నాం. భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదుకరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైంది. ఇక్కడ భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదు. కాంగ్రెస్, భారాసలకు కుటుంబమే తొలి ప్రాధాన్యత.. భాజపా మాత్రం దేశానికే తొలి ప్రాధాన్యం ఇస్తుంది. 'కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం..' ఈ నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయి. భారాస, కాంగ్రెస్ రెండూ ఒకటే.. నాణేనికి బొమ్మాబొరుసులాంటివి. అవి అవినీతి పార్టీలు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని కాలరాశాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ప్రజల కలలు సాకారమవుతాయని అందరూ భావించారు. కానీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టి కుటుంబ లబ్ధి కోసమే భారాస పనిచేసింది. స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ కూడా కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసింది. వంశపారంపర్య రాజకీయాలతో దోపిడీ చేసింది. మాజీ ప్రధాని పీవీని కూడా ఆ పార్టీ అవమానించింది. ఆయన పార్థివదేహాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి



అనుమతించలేదు. పీవీకి భారతరత్న ప్రకటించి భాజపా గౌరవించింది. దేశానికి ఆయన చేసిన సేవ ఎంతో ఉన్నతమైంది. పీవీ కుటుంబంలోని మూడు తరాల సభ్యులను కలిశాను. వారి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నా.దేశవ్యాప్తంగా 'ఆర్ఆర్' ట్యాక్స్‌పైనే చర్చఅవినీతిలో కాంగ్రెస్, భారాసది ఫెవికాల్ బంధం. ప్రజల ముందు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు. తెరవెనుక మాత్రం అవినీతి సిండికేట్‌గా మారుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది.. అధికారంలోకి వచ్చాక ఆ అవినీతిపై దర్యాప్తు చేయట్లేదు. తెలంగాణ నుంచి దిల్లీ వరకు దేశవ్యాప్తంగా ఆర్ఆర్ ట్యాక్సుపైనే చర్చ జరుగుతోంది. 'ఆర్ఆర్ఆర్' సినిమా కంటే ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లు మించిపోయాయి. తెలంగాణలోని ఆర్ లూటీ చేసి.. దిల్లీలోని ఆర్‌కు ఇస్తున్నారు. వారి ఆటను ప్రజలు గమనిస్తున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు" అని మోదీ అన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న ప్రధాని మోదీ..

### కోడె మొక్కులు చెల్లింపు



వేములవాడ: మే 08. (తరణం బ్యూరో) ప్రధాని నరేంద్ర మోదీ వేములవాడ చేరుకుని రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మొక్కును చెల్లిస్తే కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకంపండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు. ప్రధాని ఆలయ ఆవరణలో భక్తులకు అభివాదం చేశారు. ఆయన ఇక్కడి నుంచి బయలుదేరి భాజపా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు.

## అమేఠీలో తుపాకుల పరిశ్రమ ఉంది': పాక్ నేతకు స్మృతి ఇరానీ కౌంటర్

అమేఠీ: మే 08. (తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ని ప్రశంసిస్తూ పాకిస్థాన్ మాజీ మంత్రి చేసిన పోస్టుపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ స్పందించారు.పాక్-రాహుల్‌కు ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు. "నేను ఇప్పటివరకు ఒక కాంగ్రెస్ నాయకుడితో పోరాడాను. కానీ స్మృతి ఇరానీని ఓడించాలని పాక్ నాయకుడు ఒకరు అన్నారు. మీరు మీ దేశాన్ని సరైన రీతిలో ముందుకు తీసుకెళ్లలేకపోతున్నారు కానీ.. అమేఠీ గురించి ఆందోళన చెందుతున్నారు. నా మాటలు ఆ నేతవద్దకు చేరితే..ఆయనకో విషయం చెప్పాలని అనుకుంటున్నాను. ఈ అమేఠీలో ప్రధాని మోదీ సారథ్యంలో ఏకే 203 రైఫిల్స్ పరిశ్రమను నిర్మించారు. వాటిని పాక్ సరిహద్దుల్లోని ఉగ్రవాదుల్ని మట్టుపెట్టడానికి ఉపయోగిస్తున్నారు" అని హెచ్చరించారు. అలాగే పాక్ మాజీ మంత్రి చేసిన పోస్టును రాహుల్ ఇంతవరకు ఖండించకపోవడాన్ని ప్రశ్నించారు. ఆ దేశంతో ఉన్న సంబంధం ఏంటని అడిగారు. స్వదేశంలో ఎన్నికలు జరుగుతుంటే.. విదేశీ నేల నుంచి రాహుల్‌కు మద్దతు లభిస్తోందని విమర్శించారు.పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన ఫవాద్ హుస్సేన్ ఇటీవల తన సోషల్ మీడియా ఖాతాలో రాహుల్ గురించి ఓ పోస్ట్ పెట్టారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత ప్రసంగించిన వీడియోను షేర్ చేసి.. 'రాహుల్ ఆన్ ఫైర్' అని రాసుకొచ్చారు. దీనిపై భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. "పాక్ నేతలు రాహుల్‌ను ప్రమోట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ దేశంలో పోటీ చేయాలనుకుంటోందా? మేనిఫెస్టో దగ్గర నుంచి ఈ ప్రశంసల వరకు హస్తానికి దాయాదితో ఉన్న స్నేహం మరింత స్పష్టమైంది" అని భాజపా ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ



విమర్శించిన సంగతి తెలిసిందే.అమేఠీలో మరోసారి విజయం సొంతం చేసుకోవాలని స్మృతి పట్టుదలతో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆమె రాహుల్‌ను ఓడించిన సంగతి తెలిసిందే. ఈసారి కాంగ్రెస్ తరఫున ఇక్కడి నుంచి కిశోరీ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు. హస్తానికి మంచి పట్టున్న ఈ స్థానంలో గాంధీ కుటుంబసభ్యులు పోటీలో లేకపోవడం 25 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## ఇజ్రాయెల్‌కు భారీ షాకిచ్చిన అమెరికా.. కీలక ఆయుధ సరఫరా నిలిపివేత



ఇంటర్నెట్‌డెస్క్: మే 08. (తరణం బ్యూరో)అమెరికా మాటలను పెడచెవిన పెట్టి గాజాలోకి చొచ్చుకెళుతున్న ఇజ్రాయెల్ కు ఓ షాక్ ఎదురైంది. వాషింగ్టన్ నుంచి అందాల్సిన కీలక ఆయుధాల షిప్‌మెంట్‌ను నిలిపేసినట్లు తెలుస్తోంది.ఒక్కోటీ 900 కేజీల బరువుండే 1,800 బాంబులు, 226 కేజీల బరువుండే మరో 1,700 బాంబులు ఇప్పుడు టెల్‌అవీవ్‌కు అందవు. ఈ విషయాన్ని బైడెన్ కార్యవర్గంలోని కీలక అధికారి ధ్రువీకరించారు. రఫాలో పౌరుల భద్రత, వారికి మానవీయ సాయంపై అమెరికా ఆందోళనలు పట్టించుకోని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ ఆపరేషన్‌పై అమెరికా మొదటి నుంచి అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. తాము సరఫరా చేస్తున్న ఆయుధాలను జనసాంద్రత తీవ్రంగా ఉన్న చోట్ల ఏ విధంగా ఉపయోగిస్తారనే ఆందోళనలు కూడా అగ్రరాజ్యంలో ఉన్నాయి. ప్రస్తుతం రఫాలో దాదాపు 10 లక్షల మందికిపైగా తలదాచుకొంటున్నారు. ఈ నేపథ్యంలో "రఫాలో భారీ ఆపరేషన్లు చేపట్టకూడదని. ఆ ప్రాంతంలోకి మానవీయ సాయం పంపించేందుకు ఉన్న మార్గాలను అన్వేషించేందుకు వీలుగా చర్చలు జరుపుతున్నాం. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ రఫాలో వాడుతుందని అనుమానిస్తున్న ఆయుధాల ఎగుమతిని పునఃసమీక్షిస్తున్నాం" అని అమెరికా వర్గాలు వెల్లడించాయి. వీటిల్లో జేడామ్ కిట్స్ సరఫరా అంశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై ఇజ్రాయెల్ నుంచి ఎటువంటి స్పందనా రాలేదు. మరో వైపు కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకారం తెలిపినప్పటికీ, ఇజ్రాయెల్ మాత్రం రఫాపై దాడిని కొనసాగించాలనే నిర్ణయించింది. మంగళవారం ఉదయం ఐడీఎఫ్ యుద్ధ ట్యాంకులు గాజావైపున ఉన్న రఫా క్రాసింగ్‌ను ఆక్రమించాయి. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ తమకు తెలిపినట్లు ఈజిప్టు అధికారి ఒకరు వెల్లడించారు. ఈ రఫా క్రాసింగ్ నుంచే ఆదివారం రాత్రి హమాస్ దళాలు దక్షిణ ఇజ్రాయెల్‌పై రాకెట్లు ప్రయోగించాయి. రఫాపై సోమవారం ఇజ్రాయెల్ దాడులకు సిద్ధమవుతున్న వేళ.. కాల్పుల విరమణకు హమాస్ అంగీకరించిన సంగతి తెలిసిందే. అయితే ఇది తమ కీలక డిమాండ్లకు అనుగుణంగా లేదంటూ బెంజమిన్ నెతన్యాహు తిరస్కరించారు. ఆ వెంటనే ఇజ్రాయెల్ యుద్ధ కేబినెట్ సమావేశమై.. రఫాపై మిలిటరీ ఆపరేషన్‌కు పచ్చజెండా ఊపింది.

## బెయిలిస్తే.. సీఎం విధులు నిర్వహించకూడదు

### కేజ్రీవాల్‌కు స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం

దిల్లీ: మే 08. (తరణం బ్యూరో)మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో ఇంకా ఊరట లభించలేదు.

ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసే అంశంపై మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఒకవేళ బెయిల్ మంజూరు చేస్తే ముఖ్యమంత్రిగా అధికారిక బాధ్యతలు నిర్వర్తించొద్దని పేర్కొంది. "ఇది అసాధారణ పరిస్థితి. అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు ఎన్నుకున్న ఓ ముఖ్యమంత్రి.తరచూ నేరాలు చేసే వ్యక్తి కాదు. లోక్‌సభ ఎన్నికలు ఐదేళ్లకోసారి వస్తాయి. పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ధర్మాసనం అభిప్రాయాన్ని ఈడీ తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వ్యతిరేకించారు.అనంతరం ధర్మాసనం స్పందిస్తూ.. "ఒకవేళ ఈ కేసులో మీకు (కేజ్రీవాల్‌కు) బెయిల్ మంజూరు చేస్తే అధికారిక విధులు నిర్వర్తించేందుకు మేం అనుమతించబోం. అలా చేస్తే ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటుంది. బెయిల్‌పై విడుదలైతే ఫైళ్లపై సంతకాలు చేయొద్దు" అని తెలిపింది.ఇందుకు కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ అంగీకరించారు. సీఎం ఎలాంటి పత్రాలపై సంతకాలు చేయరని, అయితే ఆ కారణంతో లెఫ్టినెంట్ గవర్నర్ దస్త్రాలను తిరస్కరించకుండా చూడాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు."బుధవారం వాదనలు వింటాం. వీలుకాకపోతే



గురువారం విచారణ చేస్తాం. ఆ రోజూ కుదరకపోతే వచ్చే వారం వింటాం" అని జస్టిస్ ఖన్నా తెలిపారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని ఈ నెల 20 వరకు దిల్లీ రౌజ్ ఎవెన్యూ కోర్టులోని సీబీఐ, ఈడీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా పొడిగించారు. సీబీఐ కేసులో మనీశ్ సిసోదియా కస్టడీని కూడా ఈ నెల 15 వరకు పొడిగించారు.

# సాయినాథ్ శర్మ ఆద్వర్యంలో 120 కుటుంబాలు వైసీపీ లో చేరక.



కమలాపురం, మే 8(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గం కొమ్మెద్ధి గ్రామంలో వైసీపీ కి ప్రజలు నిరాజనం పట్టారు. కమలాపురం నియోజకవర్గ ప్రజా నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు చింతకొమ్మదీన్నే జెడ్పిటిసి నరేన్ రెడ్డి డీసీసీ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు గండ్లురు అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో మంగళవారము120 కుటుంబాలు వైసీపీ పార్టీ లో చేరారు.నాయకులు గ్రామానికీ రాగానే గ్రామంలోని సాయినాథ్ శర్మ వర్గీయులు ప్రతాప్ రెడ్డి కరుణాకర్ రెడ్డి తదితరులు వైసీపీ నాయకులకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా గ్రామంలో వైసీపీ పార్టీలో చేరిన వారికీ కండువా కప్పి ఆహ్వానించారు. గ్రామం లో కార్యకర్తల అభిమానుల ఆత్మీయుల జై జగన్ నినాదాలతో హొరెత్తించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తిరుమల రెడ్డి మండల కన్వీనర్ రఘునాథ్ రెడ్డి కొమ్మద్ది మాజీ సర్పంచ్ నిమ్మకాయల గంగిరెడ్డి తదితరులు భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు అందుకొన్న డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.

మదనపల్లి మే 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ గా డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి బాధ్యతలు అందుకొన్నారు. ఇటీవల బెంగుళూరు నందు జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ టీం ఉత్సవ్ 2024 - 25 కు గాను రీజనల్ చైర్ పర్సన్ మరియు జోన్ చైర్ పర్సన్స్ ను ప్రకటించారు. ఇందులో భాగంగా మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వరుసగా రెండు సంవత్సరాలు గా కొనసాగుతున్న డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి కి లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ గా పదోన్నతి లభించడం పై లయన్స్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల కాలంలో మదనపల్లి లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయడంతో పాటు ప్రజలకు చేరువ చేశారు. అంతే కాకుండా లయన్స్ క్లబ్ అంటే కేవలం కంటి వైద్య సేవలకు మాత్రమే పరిమితం అనే ఆలోచన ను చరిపి వేసి అన్ని రకాల సేవలకు ముందుంటుందని చాటి చెప్పారు. లయన్స్ క్లబ్ సేవల పట్ల ప్రజల విశ్వాసాన్ని చురగొన్నారు. జోన్ చైర్ పర్సన్ గా మరింత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయడంతో పాటు ప్రజలకు చేరువ చేయడంలో సత్ఫలితాలు సాధిస్తారన్న విశ్వాసాన్ని పలువురు వ్యక్తం చేశారు.




# టిడిపి తోనే గ్రామాల అభివృద్ధి

ఒంటిమిట్ట మే 8 తరణం విలేఖరి తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్రంలోని ప్రతి గ్రామము అభివృద్ధి చెందుతుందని సుగవాసి మురళి అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని మంటపంపల్లి పంచాయితీలోని మండపంపల్లి, అచ్చంపేట,, ఆర్ సి పురం, ఎస్టీ కాలనీ, మరుకుడుపల్లి గ్రామాలలో ఎంపీటీసీ సుంకేసుల భాష ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సుగవాసి మురళి కి సుంకేసుల భాష ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు శాలువ కప్పి, పుష్పమాలవేసి, పుష్ప గుచ్చము అందజేసి ఘనంగా సత్కరించారు. ఏ గ్రామంలో పట్టిన మహిళలు కర్పూర హారతులతో వారికి స్వాగతం పలికారు. వారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరింప సాగారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. వారు మాట్లాడుతూ మారుమూల ఉన్న గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాస బాలసుబ్రమణ్యం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తామని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా బాలసుబ్రమణ్యం దృష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రతి ఒక్కరూ భావితరాలను, తమ బిడ్డల భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని, తమకు మేలు చేయబోయే అభ్యర్థులను ఎన్నుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం లో గంగ జాతర వేడుకలు.

## అమ్మవారికి డీలు, బోనాలు సమర్పించిన భక్తులు.
## రజక సంఘాలు రాష్ట్ర సమాఖ్యా ఉపాధ్యక్షులు ముసలి కుంట నాగయ్య.
## ఆలయ కమిటీ చైర్మన్ కె. వెంకటరమణ.






మదనపల్లి మే 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం అమ్మ చెరువు ధోబి ఘాట్ నందు వెలసిన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం లో బుధవారం గంగ జాతర వేడుకలు అత్యంత వైభవం గా జరిగాయిని శ్రీరామ రజక కో- ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ కె. వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు, రజకసంఘాలు రాష్ట్ర సమాఖ్యా ఉపాధ్యక్షులు ముసలి కుంట నాగయ్య ముఖ్య అతిధిగా హాజరై తొలి పూజ లో పాల్గొన్నారు. ప్రతి యేటా అనవా యితీగా జరిగే జాతర లో భాగంగా రింగురోడ్డు లోని ఆంజనేయస్వామి ఆలయం నుండి అమ్మ వారికి డీలు, బోనాలు మేల తాళాలతో తరలి వచ్చి సమర్పించడం జరిగింది. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రజక సంఘాలు రాష్ట్ర సమాఖ్యా ఉపాధ్యక్షులు ముసలి కుంట నాగయ్య మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులునియోజక వర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండి సకాలంలో మంచి వర్షాలు కురిసి, పాడిపంటలతో రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అలాగే ఈ నెల 13 న జరిగే శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లంతా తమ ఓటు హక్కును సద్విని యోగం చేసుకుని మంచి నాయకత్వాన్ని, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ కె. వెంకటరమణ మాట్లాడుతూ మంగళ వారం మెదలైన జాతర వేడుకలు భక్తి శ్రద్ద లలో బుధవారం ముగిసిందన్నారు. అలాగే పెద్ద ఎత్తున భక్తులు, పుర ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కృపాకటాక్షానికి పాత్రులు అయ్యారని తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఆలయం లో ముసలి కుంట నాగయ్య కు దుశ్యాలువతో సన్మానించి, తీర్థ, ప్రశాదాలు అందజేసి అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో వేమ నారాయణ, ఏ. చంద్ర, లక్ష్మీదేవి, సరోజమ్మ, ఆంజనేయులు, నాగరాజ, విజయమ్మ, మనిగే భాస్కర్ నాయుడు, నరేష్ లు పాల్గొన్నారు.

# ఉమ్మడి పార్టీ ల కూటమి అభ్యర్థులు గెలుపు కోసం నేడు శాంతి హోమం.

## చౌడేశ్వరి ఆలయం లో ప్రత్యేక పూజలు.
## బిసి హక్కుల పోరాట సమితి ఎపి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్.

మదనపల్లి మే 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఉమ్మడి పార్టీ ల కూటమి అభ్యర్థులు గెలుపు కోసం నేడు శాంతి హోమం మరియు శ్రీ చౌడేశ్వరి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు బిసి హక్కుల పోరాట సమితి ఎపి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ స్పష్టం చేశారు. బుధవారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గురువారం ఉదయం బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి పార్టీ ల విజయానికి దైవ భలం తోగుగా ఉండేలా అమ్మవారి ఆశీస్సులు కోసం పూజలు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రం లో మూడవ సారి నరేంద్ర మోదీ, రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు కొలువు దిరే విధంగా లోక కళ్యాణం కోసం చేసే పూజలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు, ప్రతినిధులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కాగానే రాష్ట్రం లో బిసి జన గణన, బిసి రక్షణ చట్టం చేసే విదంగా చర్యలు తీసుకొంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా బిసి జన గణన జరిగేలా కేంద్రం లో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అండగా ఉంటారని తెలిపారు. అలాగె బిసి ల అభివృద్ధి కి అటు కేంద్రం లోను, ఇటు రాష్ట్రం లోను అధిక ప్రాధాన్యత ఇవ్వడం తో పాటు అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి కూటమి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి పార్టీ ల నాయకులు, బిసి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగినేని గోవిందు, వై వి. శేఖర్ నాయుడు, మేకల లక్ష్మీనారాయణ, రామ లింగయ్య,చిన్న రెడ్డెప్ప,మేకల చంద్ర,రెడ్డెప్ప,ఆర్.కె.రామకృష్ణ,రామకృష్ణ,నాగేంద్ర, కుమార్, మణి, చంద్రయ్య, వెంకట్రమణ, సుదర్శన్,మణి లు పాల్గొన్నారు.



# పోతులూరి వీరబ్రహ్మ స్వామి ప్రత్యేక పూజలు

నెల్లూరు మే 8(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని రాజుల ఎరగుంటపాళెం,రావూరు మండలంలోని అక్కమాంబపురం గ్రామాల ఆరాధ్య దైవమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణం జరిగి 41 రోజులు పూర్తి కావడంతో ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు విరివిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అక్కడ భజనలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.



# సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైసిపిని గెలిపించండి

## రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి,
## ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

సిద్దవటం మే 8 ( పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి )సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైసిపిని గెలిపించాలని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి,రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్ నాథ్ రెడ్డి,సిద్ధవటం మండల వైసిపి ఇన్చార్జి మేడా మధుసూదన్ రెడ్డి,వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డిలు అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని భాకరాపేట మూడు రోడ్ల సర్కిల్ వైయస్సార్ విగ్రహం నుంచి ఒంటిమిట్ట వరకు ఎన్నికల ప్రచార రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు.వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, మాజీ సర్పంచ్ కొత్తమద్ది సుబ్బయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముందుగా వారికి స్థానిక నాయకులు భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు.రోడ్ షో కార్యక్రమానికి భారీ ఎత్తున వైసీపీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వైసిపి ప్రభుత్వం నవరత్నాలు పేరిట ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.ఆపథకాలు మళ్ళీ ప్రజలకు అందాలంటే వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి,ఆకేపాటి సాయి భరత్ రెడ్డి,కెవి సుబ్బయ్య,వైసిపి యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి,పల్లె సుబ్బరామి రెడ్డి ఉపాసి రమణారెడ్డి,వలిచాన్,కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్,రావుల సుబ్బారెడ్డి,కాదే రమణ, నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రోడ్ షో కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు గజ మాలలతో ఆహ్వానం

సిద్ధవటం మే 08(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మంగళవారం సాయంత్రం రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి.మండల ఇన్చార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డిల రోడ్ షో కార్యక్రమం ఘనంగా జరిగింది మండలంలోని భాకరాపేట చెక్ పోస్ట్ నుంచి రోడ్ షో ప్రారంభమైంది. రోడ్ షో కు అడుగడుగునా మహిళల కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. మాధవరం -1 లో మేకపాటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో వారికి స్వాగతం పలికారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చి కార్యకర్తలు నాయకులు మధ్య కార్యక్రమం విజయవంతం చేశారు.రోడ్ షో కార్యక్రమానికి భారీగా కార్యకర్తలు తరలిరావడంతో జాతీయ రహదారి జనసంద్రంగా మారి కిక్కిరిసింది.ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ నాయకులు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మేడా మధుసూదన్ రెడ్డి, అకేపాటి సాయి భరత్ రెడ్డి, నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రతినిధి పందుగాయల రత్నాకర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, జెడ్పీటీసి సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల కో - ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, జిల్లా రైతు విభాగం కార్యదర్శి పల్లె సుబ్బరామి రెడ్డి, మైనారిటీ సెల్ కార్యదర్శి వలీచాన్, బీసీ సెల్ కార్యదర్శి కేవి సుబ్బయ్య, మాధవరం వన్ యువ నాయకుడు మేకపాటి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు టక్కోలు క్రిష్ణారెడ్డి, ఉపాసి వెంకట రమణా రెడ్డి, ఎంపీటీసీ లు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, దేరంగుల శివయ్య, సర్పంచు లు ఈశ్వర్ రెడ్డి, అవ్వారు జానకి రామయ్య, చేపూరి ఓబయ్య, శ్రీకాంత్, మేరువ బాలాజీ,



వైసీపీ నాయకులు ఆలం గోపాల స్వామి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, మేకల క్రిష్ణారెడ్డి, ముసలి చంద్ర ఓబుల్ రెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, మహిళా నాయకురాలు విజయమ్మ, మాచనూరు సుబ్బారెడ్డి, ఆలం క్రిష్ణ చైతన్య, దుగ్గిరెడ్డి శోభన్ రెడ్డి, రోశిరెడ్డి, బొగ్గిడి శివరామి రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు

# విస్తృతంగా సాలాబాదు లో టిడిపి ఎన్నికల ప్రచారం

ఒంటిమిట్ట మే 8 తరణం విలేఖరి పిల్లల భవిష్యత్తును, భావితరాలను దృష్టిలో ఉంచుకొని, తమకు మేలు చేసే నాయకులని ఎన్నుకోవాలని ఒంటిమిట్ట మండలం టిడిపి ఇంచార్జి సుగవాస శ్రీనివాసులు అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని సాలాబాదు గ్రామంలో ప్రతాపరెడ్డి, బుజ్జి, లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకట రామిరెడ్డి, ముమ్మడి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి టిడిపి ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. వారు సుగవాసి శ్రీనివాసులకు మేళ తాళాలతో, డబ్బు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు శాలువా కప్పి, పుష్ప మాల వేసి ఘనంగా సత్కరించారు. వారు గ్రామములోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి పార్టీలు ఏర్పాటుచేసిన మేనిఫెస్టోను వివరించారు. మేనిఫెస్టోలో ప్రతి అంశాన్ని తప్పక నెరవేరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామము జనసంద్రంగా మారడంతో ఎటు చూసినా తెలుగు తమ్ముళ్లతో కిటకిట లాడినది. మహిళలు అడుగడుగునా వారికి కర్పూర హారతులతో స్వాగతం పలికారు. సుగవాస బాలసుబ్రమణ్యం అందరికీ అందుబాటులో ఉంటాడని, ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తారని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఆయనను గెలిపించాలని ప్రజలను కోరారు గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా అభివృద్ధికి మారుపేరు టిడిపి అని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటేఅది కేవలం తెలుగుదేశం పార్టీతోనే



సాధ్యమవుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు కొద్దిసేపు ఆలోచించి తమ ఓటును వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు వినోద్ రెడ్డి, ఓబుల్ దాసు,మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి, కట్టా నారాయణ, సుబ్బరాయుడు, మండల పరిధిలోని కూటమి పార్టీల నేతలు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో ఎన్డీఏ కూటమికి మద్దతుగా అతికారి కృష్ణ, రాతాల రామయ్య ప్రచారం

సిద్దవటం మే 08(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ, జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాతాల రామయ్య, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అతికారి కృష్ణకు రాతాల రామయ్య కూటమి నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో ఎమెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను, పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి మేనిఫెస్టోను ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కుప్పాల వెంకటసుబ్బయ్య, పుత్తా రామచంద్రయ్య,నాగముని రెడ్డి,గంజి సుబ్బరాయుడు, మాసా బాలకృష్ణ,చలపాటి చంద్ర,చెంచయ్య నాయుడు పొట్టా శివ, సూదా మురళి,గూండ్ల బాబు,బాణాల హరి



తదితరులు పాల్గొన్నారు

# మధ్యప్రదేశ్ మహేశ్వర్ లో నర్మదా మహా పుష్కరాలు.

## ముని గోపాలకృష్ణ, ధనలక్ష్మీ దంపతులకు అన్న ప్రసాద వితరణ జాతీయ సేవా పురస్కారం తో సన్మానం.

మదనపల్లి మే 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని మహేశ్వర్ లో కొనసాగుతున్న నర్మదా మహా పుష్కరాలు మే 1, 2024 న మొదలై మే 12, 2024 వరకు జరుగుతున్న శుభ సందర్భములో ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు శ్రీ వెంక టేశ్వర బ్రాహ్మణ నిత్యాన్నదాన ట్రస్ట్ చైర్మన్ నారాయణ మూర్తి, సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు ముని గోపాలకృష్ణ, విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మీ భక్తుల ఆకలి తీర్చే అన్న దాన కార్యక్రమం లో పాల్గొన్నారు. వేలాదిమంది భక్తుల ఆకలి తీర్చేలా పెద్ద ఎత్తున ఉచిత అన్నదానము చేయడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి వంట వారిని మధ్యప్రదేశ్ కు తీసుకు వెళ్ళి జాతీయ స్థాయిలో 29 రాష్ట్రాల నుండి తరలి వచ్చిన వేలాది మంది భక్తులకు నాణ్యమైన ఆంధ్ర రుచికరమైన భోజనాన్ని ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా శ్రీ వెంక టేశ్వర బ్రాహ్మణ నిత్యాన్నదాన ట్రస్ట్ చైర్మన్ నారాయణ మూర్తి పుష్కరాల్లో పాల్గొనడానికి తరలివచ్చిన భక్తులకు అన్నదాన సేవలో పాల్గొన్న ముని గోపాలకృష్ణ, ధనలక్ష్మి దంపతులకు జాతీయ స్థాయిలో అన్న ప్రసాద వితరణ సేవా పురస్కారాన్ని అందించి, జ్ఞాపిక మరియు దుశ్శాలువ తో సన్మానించి వారి సేవా స్ఫూర్తి ని కొనియాడారు. ఈ సందర్భంగా ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న నర్మదా పుష్కరాలలో పాల్గొనేందుకు వచ్చిన భక్తులు ఆకలి తీర్చడానికి శ్రీ వెంకటేశ్వర



బ్రాహ్మణ నిత్య అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని భక్తులకు సేవలు చేసే అవకాశం కల్పించిన చైర్మన్ నారాయణమూర్తికి మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం మరియు రాష్ట్రం సుభిక్షంగా ఉండటంతో పాటు భగవంతుడు ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యం గా ఉండేలా చూడాలని వేడుకోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా జాతీయ స్థాయిలో పురస్కారాన్ని అందించి గౌరవించిన నారాయణమూర్తికి, వారి బృందానికి ధన్యవాదములు చెప్పారు.

# జగన్ తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

## రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి మే 8 తరణం విలేఖరిమండలంలోఎర్రగుడి కోనంపేట గ్రామపంచాయతీలో రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి కి ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించిన వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సోదరుడు సుదీప్ రెడ్డి అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాజీ ఎంపీపీ రెడ్డయ్య జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి కస్తూరి రాజు గారి బలం ఎంపిటిసి పోలిరెడ్డి సుబ్బారెడ్డి సర్పంచ్ రెడ్డయ్య సర్పంచ్ లక్ష్మీనారాయణ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎర్రం రెడ్డి మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి సర్పంచ్ సిద్ధక నాగిరెడ్డి ఎంపీటీసీ శివశంకర్ నాయుడు గోపాల్ రెడ్డి నాగిరెడ్డి మల్ రెడ్డి సిద్ధారెడ్డి బంగ్రెడ్డి శంకర్ రెడ్డి సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జీవీఎంసీ పాత 16,వ వార్డులో ఉమ్మడి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



(అనకాపల్లి.మే08,తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ పాత16,వ వార్డులో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులు విజయం కోసం జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్నారని ఈవీఎం లో 7 సంఖ్యగా గ్లాస్ గుర్తు ఉంటుందని,బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారని ఈవీఎం లో 3 సంఖ్యగా ఉంటుందని ముందుగా పార్లమెంట్ ఓటు రోజ్ కలర్ లో ఉంటుందని రెండవ ఓటుగా గ్లాస్ గుర్తు తెలుపు రంగులో ఉంటుందని ఓటర్లకు ఈవీఎం నమోనా బాక్స్ ని తీసుకువెళ్లి ఓటర్ లకు అవగాహన కల్పిస్తున్నారని జనసేన పట్టణ శాఖ నాయకులు బుద్ధ రాజేష్ తెలిపారు.బుధవారం సాగి సుబ్బరాజు వీధి,బొత్స వారి వీధి రెడ్డి ఆదినారాయణ స్ట్రీట్ కరెంట్ ఆఫీస్ రోడ్డు దాడి భోగలింగం నాయుడు వీధి లలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొమ్మోజి రాజు,పొన్నాడ విశ్వేశ్వరరావు , రాలి కృష్ణ,దొడ్డి రవి, ప్రసన్నకుమార్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బి వి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

## గురు రాజ్ దేశాయ్



కర్నూల్ మే 8 తరణం బ్యూరో నందవరం మండలం టీడీపీ యువ నాయకులు గురు రాజ్ దేశాయ్ 32 వ బూత్ లో రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ నీ గెలిపించాలని కోరారు మరి ముఖ్యంగా యువత మందు కు వందకు ఆశపడి ఓట్లు వేయరాదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిన్న రాముడు మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, జనసెన నాయకులు యల్లప్ప దేశాయ్ యూత్ సభ్యులు సాదిక్ తోట పాండు, కాషిమ్ వాజిద్ విరేశ్ మల్లేష్ బూత్ సభ్యులు భీమ గోపి టీడీపి నాయకులు మహిళలు పెద్దలు దేశాయ్ అభిమానులు హనుమన్న దానేలు ఇస్రాయిల్ టీడీపి%అ% కార్యకర్తలు యువకులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# నీటమునిగిన వైజంక్షన్ ప్రాంతాన్ని సందర్శించిన తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డి



కడప, చిన్న చౌక్, మే -08-(తరణం విలేఖరి)-అల్పపీడన ద్రోణివల్ల మంగళవారంరాత్రి కడపపట్టణంలో కురిసిన వర్షానికి జలమయమైన వైజంక్షన్ ప్రాంతాన్ని తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డివారి మాధవి రెడ్డి సందర్శించారు. ఆమె చుట్టుపక్కలగల వ్యాపారులను, గృహస్తులను కలుసుకొని మాట్లాడారు. వారు ఆమెకు తమ బాధలు తెలియజేస్తూ వర్షాకాలంలో నీటిమునకవల్ల చాలా నష్టపోతున్నామని తెలిపారు. ఒక్కొక్కసారి నీరు చేరినప్పుడు నాలుగైదు రోజులు వ్యాపారాలు ఆగిపోతాయని తెలిపారు. ఎన్నోసార్లు స్థానిక నాయకులతో పాటు మంత్రికికూడా తమగోడు వెల్లబోసుకున్నామని, అయినప్పటికీ వారు స్పందించిన పాపాన పోలేదని తెలిపారు. అందుకు మాధవిరెడ్డి స్పందించి విన్నపాలతో ఇలాంటి సమస్యలు పరిష్కారం కావని ఓటుతో సమాధానం చెప్పాలని తెలిపారు. రాబోయే ఎన్నికలలో సరియైన నిర్ణయం తీసుకుని ఓటు వేయాలని తద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. వచ్చే ఎన్నికలలోతెలుగుదేశం పార్టీకి ఓటువేసి ఎమ్మెల్యేగా నాకు అవకాశంఇవ్వండి కడప పట్టణాన్ని అతి సుందరంగా తీర్చిదిద్ది మీకు అప్పజెప్తానని తెలిపారు. అడపా కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుండి తమపార్టీకి కూడా ఒక్కసారి కూడా అవకాశం కల్పించలేదని, గత పాలకుల నిర్లక్ష్యంతో కడప అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకోవాలని ఆమె వారికి సూచించారు.

# గంగవరంలో వైఎస్ఆర్సిపి నాయకుల ప్రచారం..

## ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి, సాయినాథ్ శర్మకు డిసిసిబి మాజీ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన గంగవరం గ్రామస్తులు



కమలాపురం, మే 8(తరణం విలేకరి)కమలాపురం మండల పరిధిలోని గంగవరం గ్రామంలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి డిసిసిబి మాజీ చైర్మన్ గండ్లూరు అనిల్ కుమార్ రెడ్డి. సాయినాథ్ శర్మకు బాణాసంచా పేలుళ్ల మధ్య ఘనంగా స్వాగతం పలికిన గంగవరం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు వైఎస్ఆర్సిపిరాష్ట్ర నాయకులు సాయినాథ్ శర్మ అనుచరులు మల్లికార్జున, సుబ్బరాయుడు, ప్రసాద్ వారి మద్దతుదారులు 50 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికిపార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతించిన ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే మరలా జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలి. మీ ఇంటి వద్దకే పెన్షన్లు వాలంటరీ ద్వారా అందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి. మరోసారి జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యేందుకు మీ అమూల్యమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేయండి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు 95% ప్రతి ఇంటికి చేరాయి. ఈ కార్యక్రమంలోపాల్గొన్న పార్టీ నాయకులు కార్యకర్తలు.

# అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ



సిద్ధవటం మే08(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) తెలుగుదేశం వైసీపీ నాయకులు మాటలు నమ్మి ఓటర్లు ఎవరు మోసపోవద్దు అని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అసెంబ్లీ నియోజక అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ అన్నారు. బుధవారం ఆమె తన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు మీ ముందుకు వచ్చారని తెలుగుదేశం వైసిపి పార్టీ ప్రజా ప్రతినిధుల మాయలో పడి ఓటర్లు ఎవరు మోసపోవద్దని గ్రామాల్లో ఎక్కడ కూడా అభివృద్ధి లేదని, త్రాగునీటి సమస్య తీర్చలేని ప్రజా ప్రతినిధులు ఓటు అడిగే హక్కు లేదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఏమి లేదని తెలుగుదేశం వైకాపా రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఓట్లు దండుకుంటున్నారని తెలిపారు రాజంపేట నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్ని మండలాల అభివృద్ధికి గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతానని మే,13 జరగనున్న అసెంబ్లీ పార్లమెంటు ఎలక్షన్లో సింహం గుర్తుకు ఓటు వేయాలని మా మేనిఫెస్టో చెప్పిన అంశాలు ప్రతి ఒక్కటి అమలు చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలను ప్రతి కుటుంభానికి అందించడం జగనన్న కే సాధ్యం

## వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి



అన్నమయ్య మే 8 తరణం బ్యూరోరాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఓదివీడు గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రతి కుటుంబానికి మేలు చేసే ఉద్దేశంతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ జగన్ దేనన్నారు ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుబ్బరామరాజు వైసిపి సీనియర్ నాయకులు మహబూబ్ బాషా అన్సర్ భాష, వైసిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించండి అభివృద్ధికి చేసిన చూపిస్తాం

## ప్రజాసేవకే మా జీవితం అంకితం గడికోటలో సుగవాసి ప్రసాద్ బాబు ఇంటింటా ప్రచారం





అన్నమయ్య మే8 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని గడికోట గ్రామం లో బుధవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సువాసి ప్రసాద్ బాబు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి శ్రేణులు సుగవాసి ప్రసాద్ బాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు మా జీవితాలను ప్రజాసేవ కే అంకితం చేస్తామని ఎల్లప్పుడు ప్రజల లోని ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. రాజంపేట ఎన్డీఏ ఉమ్మడి కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కమలం పువ్వు గుర్తు పై, సైకిల్ గుర్తుపైఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పెద్ద ఎత్తునమహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి పూల మాలలు వేసి, పూలు చల్లి బాణసంచాలు పేల్చి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి సురేంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు,సీనియర్ నాయకులు రెడ్డిప రెడ్డి ,అమరేశ్వర రాజు, మహేశ్వర రాజు, ఎల్.జీ. రమేష్ రాజు, సురేందర్ రెడ్డి,,ఎన్ఆర్ఐ చాన్ బాషా , , అధికార ప్రతినిధి రామచంద్ర, ,, ,సుగవాసి అభిమానులు, జనసేన నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

## ప్రత్యేక అధికారికి వినతి పత్రం ..జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు



(అనకాపల్లి.మే08,తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా అనకాపల్లి పార్లమెంట్ లో ఉన్న అన్ని నియోజకవర్గాలలో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో నర్సీపట్నం (86),పాయకరావుపేట (63), చోడవరం (39),మాడుగుల (60) ఈ ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగే వేళ ప్రత్యేక భద్రత సిబ్బందిని కల్పించి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఎటువంటి అరాచకాలకు, దుచ్చర్యలకు పాల్పడకుండా ఓటర్లు స్వచ్ఛందంగా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకునేలాగా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ఎన్నికల పరిశీలకులు ప్రత్యేక అధికారి శ్రీ మోహన్ దహికర్ ఐపీఎస్ కి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ,జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

# యన్డిఏ కూటమి గెలిస్తేనే పెడరేషన్ కు నిధులు.

## పాలఏకరి ఉపనామాలను కేంద్రం గుర్తించడానికి ఎంపీ సహకారం కావాలి. 13 న జరిగే ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి ని గెలిపించాలి. అఖిల భారత పాలఏకరి సంక్షేమ సంఘం నాయకులు.



మదనపల్లి మే 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాయలసీమ తో పాటు ఇతర నియోజక వర్గాల్లో సుమారు పన్నెండు లక్షల మంది ఓటర్లు వున్నారని అఖిల భారత పాలఏకరి సంక్షేమ సంఘంఅఖిల భారత పాలఏకరి సంక్షేమ సంఘంఅధ్యక్షులు తిప్పినేని రామదాసప్ప నాయుడు,ప్రధాన కార్యదర్శి యనిగే భాస్కర్ నాయుడు (ఢిల్లీ భాస్కర్), రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ప్రెసిడెంట్బూర్లపల్లి మనోహర్ నాయుడుస్పష్టం చేశారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయం లో వారు మాట్లాడుతూ 1977 నుండి అనేక మంది పెద్దలు, ఇతర ప్రముఖులు రకరకాల కోణాల్లో సభలు, సమావేశాలు జరపడంతో పాటు విజ్ఞప్తులు సమిష్టి కృషితో 2008లో మళ్లీ పాలఏకరి బిసిలో గుర్తించ బడ్డామని వివరించారు. అయితే పాలఏకరి ఉపనామాలైన ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయునివారు, కావలి, పాళేగార్, తొలగిరి పేర్లను కూడా కేంద్ర ప్రభుత్వం ఓబిసి కింద గుర్తించాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నందు ఏపని జరగాలన్నా తప్పకుండా యంపి సహకారం వుండాలని పేర్కొన్నారు. తమ జాతి ఉపకులాలను కేంద్రం ప్రభుత్వం ఓబీసీలో చేర్చడానికి, కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం, పేద పిల్లల వసతి గృహం కోసం, పోటీ పరీక్షల స్టడీ సెంటర్స్ కోసం, శ్రీశైలంలో సత్రం కోసం సమిష్టి గా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఇందుకు అటు కేంద్రంలో , ఇటు రాష్ట్రంలో యన్డిఏ కూటమి అధికారంలోకి రావాలన్నారు. కావున 13 న జరిగే ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులు గెలవడానికి పాల ఎకరి జాతి యావత్తు అండగా నిలిచి గెలిపించాలని కోరారు.ఎన్డిఏ కూటమి అధికారం లోకి వస్తేనే ఫెడరేషన్ కు సుమారు 10 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేసి అండగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందుకోసం మళ్లీ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ముఖ్య మంత్రి అయితేనే సాధ్యం అన్నారు. కావున పాల ఏకరులందరు మూకు మ్మడిగా యన్డిఏ కూటమికి మద్దతు నివ్వాలని కోరారు.

# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్ కృష్ణయ్య, భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ సదస్సులోపాల్గొని పోరాటానికి మద్దతు తెలిపిన రాష్ట్ర బీసీ ఐక్యవేదిక

## అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి, మే 08 (తరణం ప్రతినిధి):సుందరయ్య విజ్ఞాన భవనంలో ఆర్ కృష్ణయ్య, భారత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ సదస్సులో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, బీసీ యువజన అధ్యక్షులు భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ బీసీ సదస్సులో ఆర్ కృష్ణయ్య జాతీయ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొని పోరాటం చేసి బిసిల కు జరుగుతున్న అన్యాయా లను అరికట్టి 85 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఎన్నికలో పాల్గొనిచట్టసభల్లో అత్యధిక మెజార్టీ సాధించి అధికారం చేపట్టాలని బీసీ సంఘాలను బీసీ నాయకులను బిసి అభిమానులను కోరుతూ పోరాటానికి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలను కోరుతూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి 50 శాతం రిజర్వేషన్ చట్టసభల్లో అన్నింట కల్పించాలని బీసీ సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించారు.బీసీ ఉద్యోగులలో ప్రమోషన్ పాలసీ చేసి 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని సదస్సు సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది పంచాయతీరాజ్ చట్టంలో సవరణ చేసి 34 శాతం నుండి 56 శాతానికి పెంచాలని రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బీసీల రిజర్వేషన్ పెంచడానికి జన గణనతో పాటు కులాల్లో ఉన్న జనాభా లెక్కలు తేల్చాలని, క్రిమిలేర్ ను తొలగించాలని బీసీ విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ లు కొనసాగించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, అధికారం కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో పోరాటం చేయక తప్పదని పిలుపునిచ్చారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు అరికట్టటానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీల పైన కూడా బీసీ యాక్ట్ పార్లమెంట్లో ఆమోదించాలి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ కల్పించాలని, హైకోర్టు, సుప్రీంకోర్టులో రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని, న్యాయ వ్యవస్థలోనే కాకుండా అన్ని ఉన్నత పదవులలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు, హైకోర్టులో బీసీలకు దామాషా పద్ధతి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి, అత్యధిక హాస్టలు కల్పించి పేదలకు విద్యతో పాటు భోజనాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలి. బీసీలకు 10 నుండి 80 లక్షలు వరకు లోన్ ఇపించి అభివృద్ధి పరచాలి, బ్యాంకులు లోన్లు ఇవ్వడం లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలలో కూడా రిజర్వేషన్ లు కల్పించాలని కోరడం జరిగింది. ఈ సదస్సులో గుజ్జె కృష్ణ తో పాటు పెద్దలు మాట్లాడారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రాంచందర్ యాదవ్ తన




ప్రసంగంలో బీసీల పార్టీ పెట్టాలని ఆర్ కృష్ణయ్య ని సీఎం ని చేయాలని పార్టీ పెడితేనే అది సాధ్యమని. అన్ని బిసి కులాల సంఘాలను అభిమానులను, అందరినీ ఏకం చేసి పోరాటం చేయడమే ఏకైక మార్గమని తెలిపారు. అన్ని పార్టీలలో కూడా అగ్రవర్ణాల అధిపతిమే చలామణిలో ఉన్నందున పార్టీల అధ్యక్షులు కూడా అగ్రవర్ణాల వారు కాకుండ బిసిలు

ఉండాలి అప్పుడు మనకు సాధ్యమే బీసీలకు అధికారం రావాలంటే మనం పోరాడి గెలువాలి. అడుక్కుంటే అధికారం రానే రాదు ఎవ్వరు మన చేతికి అధికారం ఇవ్వరు అనిటికీ పోరాటమే ఏకైక మార్గమని భేరి రామచందర్ యాదవ్ బీసీలకు అందరికీ పిలుపునిచ్చారు. 85 శాతం ఉన్న మన అధికారమే లక్ష్యంగ బీసీ సంఘాలు బీసీ నాయకులు బీసీ యొక్క కార్యకర్తలు పల్లె నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసి అధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ, శేరిలింగంపల్లి యాదవ సంఘం అందెల సత్యనారాయణ యాదవ్, ప్రతి జిల్లా గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం, జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, 33 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళా సోదరిమణులు, విద్యార్థి నాయకులు, వికరాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోడీ మూడవ సారి ప్రధాని కావాలని గల్ఫ్ కార్మికుల పూజలు



ఖానాపూర్ మే 8(తరణం బ్యూరో ) మూడవ సారి మోడీ ప్రధాని కావాలంటూ గల్ఫ్ కార్మికులం అందరం కలిసి (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ) ప్రత్యేక పూజలు చేసారు దేశంలోను తెలంగాణలో,భారతదేశ వ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంటు ఎలక్షన్లో బి జెపి సంబంధించిన ప్రతి అభ్యర్థి గెలిచి,నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి గా చూడాలని అబుదాబిలో బిఏపిఎస్ హిందూ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇరుదేశాల దౌత్య పరమైన సంబంధాల సందర్భంగా ఈ దేశంలో ఒక మంచి ఆలయం నిర్మించినభారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇక్కడ గల అరబ్ రాజుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు రాబోయే కాలంలో ఎక్కువ సంబంధాలు మెరుగుపరిచి ఇరుదేశాల అభివృద్ధికి దోహదపడాలని కోరారు ఈ సందర్భా%శీ%గా తమ ఇండ్ల కు ఫోన్ చేసి ప్రత్యేకంగా బంధువులకు ,స్నేహితులకు తెలియజేస్తూ బిజెపి పార్టీకి ఓటు వేయాలని కోరడం జరుగిందని ప్రకటనలో తెలిపారి ఈ కార్యక్రమంలో కుంభాల మహేందర్ రెడ్డి, ఆరే శరత్ గౌడ్ , పెనుకుల అశోక్ , పవన్ సాయి , శ్రీను , ప్రశాంత్ ,సాయి , దేవన్న , ఎండపెల్లి తిరుపతి పటేల్ , రమేష్ , నవీన్ , తిరుపతి , తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

(మెదక్ జిల్లా) మే 08 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయ పేట గ్రామంలో నిన్నటి రోజు ఇంటింటికి ప్రచారం చేస్తున్న స్థానిక మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్, మరియు గ్రామ అధ్యక్షుడు మొజంబిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు మద్దతుగా ప్రచారంరాష్ట్రంలో పదేళ్లు విధ్వంసం సృష్టించిన కేసీఆర్‌కు ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ విమర్శించారు. ఓటమి తర్వాతనైనా కేసీఆర్‌లో మార్పువస్తుందని, రైతులకు క్షమాపణ చెప్పి ఓట్లు అడుగుతారని ఆశించామని కానీ, ఆయనలో మార్పు రాలేదని దుయ్యబట్టారు. సరికదా, ఈ ప్రభుత్వం పడిపోతుందంటున్నారని మండిపడ్డారు. ఈక్రమంలోనే కేంద్ర సర్కార్‌పై స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లితెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులను మోదీ గుజరాత్‌కు తరలించారని ఆరోపించారు. ఆయన గుజరాత్‌కు మాత్రమే ప్రధానా? దేశం మొత్తానికా? అని నిలదీశారు. ఈ పదేళ్లలో తెలంగాణకు మోదీ గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చారని మెదక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్యరెడ్డి,సిద్దిరాములు,డప్పు కుమార్,ఆకులస్వామి,నాగరాజ్, కొత్తగొల్లరాజు,సాకలస్వామి. దండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నామలై రోడ్డుషో పాల్గొన్న..గోదావరి అంజిరెడ్డి




పఠాన్ చేరు, మే 08 (తరణం ప్రతినిధి):సంగారెడ్డిలో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపే లక్షంగా తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు అన్నమలై రోడ్ షోలా గోదావరి అంజిరెడ్డి.సంగారెడ్డి పట్టణంలో జరిగిన రోడ్ షో ముఖ్యఅతిథిగా తమిళ సింహం అన్న మలై, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునధన్ రావు పాల్గొన్నారు. ఈ రోడ్డుషో లో జనం ఉపొంగిన ఉత్సహంతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొల్కూరి రాజశేఖరరెడ్డి, మాణిక్ రావు, జిల్లా పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జి.రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి

## శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి.. వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, మే 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వం తరపున అన్ని కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా, మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్, కావూరి హిల్స్, అయ్యప్ప సొసైటీ కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేయలని కోరారు. మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మీ గొంతుకై ఉంటా, జీవితాంతం ప్రజా సేవకె అంకితం చేసాం, పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి అని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి



నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. మీ సహకారం ఉంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ గెలుపుకు పక్క అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నల్ల సంజీవరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారిగా చేరిన బిజెపి, టిఆర్ఎస్ నాయకులు



శేరిలింగంపల్లి,మే08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి కాలనీ బీరప్ప టెంపుల్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్, రమేష్ రెడ్డి, జరిపాటి జైపాల్, రఘుపతి రెడ్డి, అందెల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో బిజెపి, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా చేరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనవిధివిధానాలు పథకాలు గ్యారెంటీలు వాటిని అమలుపరచిన విధానాలు ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అంకితభావం నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరామని చిత్తశుద్ధితో క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీకి అన్ని వేళలా సహకరిస్తామని అధిష్టానానికి విధేయులుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు జాంగిర్, కిరణ్ కుమార్ యాదవ్, జెరిపాటి రాజు, ఉరిటి వెంకట్ రావు, వెంకట్ రెడ్డి, కార్తీక్ గౌడ్, భాస్కర్,పి సత్యనారాయణ యాదవ్, శ్రీను, భరత్, రాజేష్ సమక్షంలో భాస్కర్ కురుమ, పెద్ద కృష్ణమూర్తి కురుమ, బంకారి రాములు కురుమ,పి రాములు కురుమ, కిష్టయ్య కురుమ, బాలమ్మ కురుమ, బండారి లక్ష్మి కురుమ, బి యాదమ్మ కురుమ, బాలవ్వ కురుమ,లక్ష్మి కురుమ, వెంకటమ్మ కురుమ, కే లక్ష్మి కురుమ, స్వాతి కురుమ, యాదమ్మ కురుమ, భైరా లక్ష్మి ఎర్ర, మంగమ్మ కురుమ, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# భూమి గ్రామ కమిటీ దే ప్రెస్ మీట్ లో వీడీసీ సభ్యుల స్పష్టీకరణ

ఖానాపూర్ 8(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తిమ్మాపూర్ శివారులో గల మందోట భూమి సర్వేనెంబర్ 217 లోగల భూమి గ్రామ కమిటీ దేననిఅందులో కొంత భూమి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించారని మిగతా భూమి ఖానాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ దని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు అన్ని డాక్యుమెంటరీ పేపర్లు ఆదారాలతో సహా తమ దగ్గర ఉన్నాయని ఈ మేరకు ఆ భూమి తమ దంటు కొందరు రెవెన్యూ అధికారులను మభ్యపెట్టి ధరణిలో పట్టా సృష్టించుకున్నారని దీంట్లో ఎలాంటి వాస్తవాలు లేవని ఆరోపించారు గత అనేక దశాబ్దాలుగా పశువులను మేపేస్తాలంగా ఈ స్థలాన్ని మందుటగా తెలిపారు 1964 నుండి అనేక సంవత్సరాలు ఖానాపూర్ రైతుల గోవుటానాగా రికార్డులో ఉండేదని స్పష్టం చేశారు నేడు భూముల విలువలు పెరగడంతో కొందరు కావాలని తప్పుదోవ పట్టించడం సబబు కాదని చట్టపరంగా న్యాయపరంగా ఈ భూమి గ్రామ అభివృద్ధి కమిటీకి చెందిందని గ్రామ పెద్దలు సతీష్ రావు దేశ్ పాండే ఓలాల చిన్న నర్సాగౌడ్ మైలరపు గంగాధర్ లాండేరి కిషన్ బిల్లా శంకర్ ఇస్తారి నేత శ్యామ్ తదితరులు వివరించారు ధరణిలో పట్టా చేయడం సరి కాదని అప్పట్లోనే ఆర్డీవోకు గ్రామాభివృద్ధి కమిటీ, పట్టణ మున్నూరు కాపు సంఘం



రైతుల, ఖానాపూర్ పరిరక్షణ సమితి ఖానాపూర్ పట్టణ పద్మశాలి సంఘం ల తరపున దరఖాస్తులు చేశామని అన్నారు

# చేవెళ్ల గడ్డపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు తథ్యం

## కంటెస్టెడ్ ఎమ్మెల్యే.. రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నరేంద్ర మోడీ నిలిచిపోయారన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు, దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులని అలాంటి వారే నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తారని ఆయన తెలిపారు. మే13న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి పోలింగ్ లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని రవి కుమార్ యాదవ్ ప్రజలను కోరారు. ఈ ఇంటింటి ప్రచారంలో కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు, శంకరయ్య, శ్రీహరి యాదవ్, గోపాల్ రావు, మనోజ్,రేపాన్ రాజు, లక్ష్మణ్, తిమ్మయ్య, భాస్కర్ గౌడ్, సాయి, భాస్కర్ రెడ్డి, స్రవంతి, లలితా రెడ్డి, కవిత, మమత, జయశ్రీ, రేణుక, కళ్యాణ్, బంటి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీయే

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ (కడెం) మే 8(తరణం బ్యూరో )ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీయేనని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం కడెం మండలంలోని కల్లెడ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఎన్ఆర్ఈజిఎస్ పథకాన్ని అమల్లోకి తెచ్చామని తెలిపారు.బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ఈ 10 ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంబించిన..కాట శ్రీనివాస్ గౌడ్





పఠాన్ చేరు, మే 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని ఇంద్రేశం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భుజంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రాంభించిన పఠాన్ చేరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈకార్యక్రమంలో పోచారం గ్రామం బీఆర్ఎస్ నాయకుడు మహేష్ యాదవ్, కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పఠాన్ చేరు, మే 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక రంగాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశ భద్రతకు విసిరుతోందని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. పఠాన్ చేరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటుచేసిన కార్మిక సంఘాల మీడియా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పది సంవత్సరాల కాలంలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను ఆమోదిస్తూ, పెట్టుబడి దారులకు అండగా నిలుస్తోందని విమర్శించారు. ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికులను రోబోట్ల వలె పని చేయిస్తూ, హక్కులను కాల రాస్తుందని ఆరోపించారు. నిత్యావసర ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్న అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు విక్రయిస్తూ కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పాలిట శాపంగా మారిన లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల కాలంలో నూతన పారిశ్రామిక విధానం ప్రవేశపెట్టి వేలాది పరిశ్రమలు నెలకొల్పడంతో పాటు లక్షలాది ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం



మెడలు వంచాలంటే, త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కార్మిక సంఘాల నాయకులు ఈశ్వర్ ప్రసాద్, నర్రా బిక్షపతి, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిల్వర్ జూబ్లీ పెళ్లిరోజు వేడుకలు

## పాల్గొన్నరాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 08 (తరణం ప్రతినిధి):హిమాయత్ నగర్ మండలం వనస్థలిపురంలో జగ్గాని విజయలక్ష్మి జగ్గాని నరసింహ యాదవ్ ల 25వ పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ దంపతులిద్దరికీ సిల్వర్ జూబ్లీ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇలాగే మరెన్నో పెళ్లి రోజు వేడుకలు జరుపుకోవాలని వారికి అన్ని శుభాలు జరగాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల ఇలాగే ఒకరికొకరు తోడుగా నీడగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, వనపర్తి జిల్లా గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడు మధు యాదవ్, అందెల సత్యనారాయణ యాదవ్, కృష్ణ యాదవ్, జంగయ్య యాదవ్, నోముల సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ దాసు యాదవ్, తిరుమలయ్య యాదవ్, రాళ్ల గూడెం నరసింహులు యాదవ్, పూడూరు నగేష్ యాదవ్, భాస్కర్ యాదవ్, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



ఖానాపూర్ 8(తరణం బ్యూరో ) గత కొంతకాలంగా హిందూ మతాన్ని కించపరిచే విధంగా అయోధ్య రాంలాల పూజిత అక్షంతలను అవమానపరిచే విధంగా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలకు నిరసనగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ల పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు నిర్మల్ జిల్లా సంయోజక్ కాశి వేణి ప్రణయ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా విశ్వహిందూ బజరంగ్దళ్ సభ్యులతో తెలంగాణ తల్లి చౌక్ వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఖానాపూర్ సిఐ సైదారావు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా స్వయంగా పరిరక్షించారు

# కాంగ్రెస్ పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించిన..కార్పొరేటర్ హమీద్ పటేల్





శేరిలింగంపల్లి, మే 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ లో గల రాజీవ్ నగర్ కాలనీ సీనియర్ నాయకులు సాయిలు బుధవారం కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బీ బ్లాక్ సీనియర్ నాయకులు సత్తిబాబు, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ పై దాడిని ఖండించిన పలు ఉద్యోగ మిత్రులు



ఖానాపూర్ మే 8(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలో ఇటీవల శివాజీ నగర్ కు చెందిన అడ్వకేట్ వెంకట్ మహేంద్ర పై జరిగిన దాడిని పలు ఉద్యోగ మిత్రులు ఖండించారు. ఈ మేరకు బుధవారం వెంకట్ మహేంద్ర ను పరామర్శించి మాట్లాడారు. ఈ చర్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కారదని అన్నారు. ఇందులో లక్ష్మీ నర్సయ్య, దశరథ్, రాజు, కృష్ణ మోహన్, మహేశ్వర్, రాజేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేశ్వర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# “ఎన్డీఏ కూటమి కి పట్టం కడుదాం... వీరశైవుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం..

## - వీరశైవ లింగాయత్ కమ్యూనిటీ సమితి వ్యవస్థాపకాధ్యక్షుడు బి సి నాగరాజు




కర్నూల్ మే 08 తరణం బ్యూరో బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ లో ఎమ్మిగనూరు తాలుకా వీరశైవ లింగాయత్ సంక్షేమ సేవా సమితి వ్యవస్థాపకాధ్యక్షుడు బి సి నాగరాజు అధ్యక్షతన జరిగిన క్యాస్ట్ కమ్యూనిటీ మీటింగ్ లో కర్నూలు జిల్లా “వీరశైవ లింగాయత్ ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు, టిడిపి పార్టీ వీరశైవ లింగాయత్ క్యాస్ట్ కమ్యూనిటీ సాధికారత కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు, తదుపరి ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ వీరశైవ లింగాయత్ క్యాస్ట్ కమ్యూనిటీ సాధికారత కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ రాజ్ కుమార్, తాలూకా వీరశైవ లింగాయత్ క్యాస్ట్ కమ్యూనిటీ సమితి వ్యవస్థాపకుడు బి సి నాగరాజు లు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం కేవలం మన వీరశైవ లింగాయత్ లను ఓటు బ్యాంకు గా వాడుకుని గద్దెనెక్కి తూతూ మంత్రంగా బీసీ కార్పొరేషన్ లో మన వీరశైవ లింగాయత్ క్యాస్ట్ కమ్యూనిటీ తరపున ఓ చైర్మన్ ని కేటాయించి మన క్యాస్ట్ కమ్యూనిటీ జీవన సంక్షేమ అభివృద్ధిని, పురోభివృద్ధిని నిర్వీర్యం చేసిందని, సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, వర్తక, వాణిజ్య, వ్యాపార మొదలైన రంగాల్లో వీరశైవులు మెరుగైన జీవన ప్రమాణాలు గావించుకోవడానికి తగిన నిధులు కేటాయించకుండా చిన్నాభిన్నం చేసిందని అందుకే మనకున్న ఎన్నో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి మొదలైన అన్ని రంగాల్లో ఎన్డీఏ కూటమి భాగస్వాములైన జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీల బీసీ డిక్లరేషన్ లో భాగంగా వీరశైవులకు ప్రత్యేకమైన డిక్లరేషన్ ఇవ్వడం జరిగిందని ఇందులో ముఖ్యంగా నాలుగు పాయింట్లు మ్యానిఫెస్టో పేర్కొనడమైనదని అవి 1. బీసీ లో చేర్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వీరశైవులకు ఓబీసీ కోటాలో చేర్పించేందుకు కృషి చేస్తామని, 2. ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రాలలో ఒకటైన శ్రీశైల మల్లికార్జున స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పదవి శాశ్వతంగా వీరశైవులకే కేటాయించడం జరిగిందని, 3. శ్రీశైల క్షేత్ర ముఖద్వారమైన కర్నూల్ లో “బసవభవన్” ను నిర్వహించడం జరుగుతుందని, కర్ణాటక నుంచి వచ్చే పాదయాత్రలకు అనుకూలంగా ఉండడానికి అలాగే వీరశైవులకు ఒక హబ్ లాగా ఉంటుందని, 4. రాష్ట్రంలోని అన్ని శివ క్షేత్రాలయాల్లోని కమిటీ లో వీరశైవులకు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు, కావున రాష్ట్ర వ్యాప్తంగా మా వీరశైవ లింగాయత్ క్యాస్ట్ కమ్యూనిటీ తరపున మన ఆత్మగౌరవాన్ని కాపాడే ఎన్డీఏ కూటమి భాగస్వాములైన జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి లుగా పోటిచేస్తున్న వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగుతోందని తెలిపారు, కావున మన ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వీరశైవ లింగాయత్ క్యాస్ట్ కమ్యూనిటీ భాందవ్యులందరు తప్పకుండా ఎన్డీఏ కూటమి నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ బీ వీ జయ నాగేశ్వర్ రెడ్డి గారి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో రామలింగప్ప, విజయ్ కుమార్, ఈరన్న, చంద్రన్న, బస్వరాజు, విశ్వనాథ, కైలాషు వివిధ మండలాల, గ్రామాల వీరశైవులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాన్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గెలుపు కొరకు ఆకేపాటి సాయి అఖిల్ రెడ్డి ముమ్మర ప్రచారం



రాజంపేట.మే.8 (తరణం ప్రతినిధి) పెద్దనాన్న రాజంపేట అసెంబ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి గెలుపు కోసం బుధవారం రోళ్లమడుగు, బాలరాజు పల్లి గ్రామాలలో ఆకేపాటి సాయి అఖిల్ రెడ్డి గడప గడపకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసు కుంటు మీ సమస్యలు మా సమస్యలు అంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ బుర్రు నాగేశ్వరరావు రోళ్ళమడుగు, సర్పంచ్ రఘురాం రాజు సుబ్బరాజు బుర్రు రాజా, బుర్రు ఉపేంద్ర, బుర్రు రవి కుమార్, బుర్రు సురేంద్ర బాబు, పోలి హరినాథ్, వేంకట రామయ్య, విశ్వనాథ్ నాయుడు, రమేష్ నాయుడు లతో పాటు గ్రామ పెద్దలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. సాయి అఖిల్ రెడ్డికి గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో కె.ఆర్ వర్మా, అన్నమయ్య జిల్లా విద్యా విభాగ జాయింట్ సెక్రెటరీ పోలి పెంచల్ రెడ్డి, యూత్ లీడర్ సార రాజేష్, గొంటు మణి, ఇంకా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ ను పరిశీలించిన డి.పి.ఎమ్.ఓ డాక్టర్ రియాజ్బెగ్







రాయచోటి మే08 తరణం ప్రతినిధి హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ ను అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.పి.ఎమ్.ఓ) డాక్టర్ రియాజ్బెగ్ డి.ఎన్. ఎమ్.ఓ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలసి పరిశీలించారు.ఈసందర్భంగా డి.పి.ఎమ్.ఓ.డాక్టర్ రియాజ్బెగ్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఈనెల 8నుండి9వ తేదీ వరకు నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక టీకాల శిబిరం జిల్లా కేంద్రంలోని రాయచోటి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల నందు నాలుగు బృందాలతో నిర్వహిస్తామని ఒక్కో బృందం లో వైద్యాధికారి తో సహా 7 మంది సభ్యులు ఉంటారని ఈ నాలుగు బృందాలను పర్యవేక్షణ చేయడానికి డాక్టర్ సునీత ను నియమించడం జరిగిందని రాయచోటి శిబిరం లో మొత్తం 120 మంది హజ్ యాత్రికుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి టీకాలు వేయడం జరుగుతున్నదని అన్నారు. అలాగే రెండవ శిబిరం మదనపల్లె పట్టణం లోని జిల్లా ప్రధాన వైద్యశాల లోని డి ఈ.ఐ. సి కేంద్రంలో డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో నాలుగు బృందాలు టీకాలు వేయడం జరుగుతుంది అన్నారు.మదనపల్లె లో 150 మంది హజ్ యాత్రికుల కు పోలియో,మెంఇంజో కొకల్ ,ఇన్ఫుఎంజా వ్యాక్సిన్స్ వేయడం జరుతుందని అనంతరం వారికి వ్యాక్సినేటెడ్ సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరుగుతుంది అన్నారు.ఈ శిబిరాలు ఉదయం 9.00గం నుండి సాయంత్రం 4.00గం వరకు నిర్వహిస్తారని కావున హజ్ యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో డాక్టర్ సునీత మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మనుబోలు లో గుర్తు తెలియని వ్యక్తి మృతి..



నెల్లూరు మే 8(తరణం బ్యూరో )మనుబోలు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది.. ఈ ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తిమృతి చెందాడు..మనుబోలు క్రాస్ రోడ్డు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కలకత్తా నుండి చెన్నై వెళ్ళే జాతీయ రహదారిపై.. మనుబోలు క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఓ వ్యక్తిని ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి మృతి చెందాడు. సంఘటనా స్థలికి ఎస్ఐ అజయ్ కుమార్,సిబ్బంది చేరుకుని మృతుడి వివరాలు ఆరా తీశారు. మృతుడి చేతిపై షాడో అనే పచ్చబొట్టు వేసి ఉంది.ప్రమాదానికి కారణమైన వాహనం నిలవకుండా సంఘటన స్థలం నుండి వెళ్ళి పోవడంతో వాహనం ఆచూకీ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.మృత దేహాన్ని గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైకాపా ప్రభుత్వంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు

### గూడూరు అభ్యర్థి మురళిధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి



నెల్లూరు మే 8(తరణం బ్యూరో )త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా మురళీధర్, ఎంపిగా గురుమూర్తిని గెలిపించాలని రేవంత్ చక్రవర్తి అభ్యర్దించారు.చిల్లకూరులో వైకాపా అద్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.స్థానిక నాయకులు,కార్యకర్తలు రేవంత్ చక్రవర్తికి ఘన స్వాగతం పలికారు.చిల్లకూరు గ్రామంలో వైకాపా అద్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో పాల్గొన్న వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అంటూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంను చేయాలన్నారు.మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి మురళీధర్, గురుమూర్తిలను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందవరం సుబ్బారావు,రాజేష్ రెడ్డి, రాజ, రమణా రెడ్డి, రవీంద్ర రెడ్డి, శివారెడ్డి, శ్రీహరి, పిల్లెళ్ళ సురేష్, కోకోలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి వరుస షాక్ లు ఇస్తు కోలుకోని దెబ్బ కొడుతున్న ఆకేపాటి మురళి రెడ్డి



రాజంపేట.మే.8 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకే పాటి మురళి రెడ్డి షాక్ లు ఇస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులను పార్టీలో చేర్చుకోవడంలో తనదైన శైలిలో వ్యవహరిస్తున్నారు. బుధవారం రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సోదరుడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళీ రెడ్డి సమక్షంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పోలి మురళీ రెడ్డి, ఏపీ ఎల్ ఎల్ సి డైరెక్టర్ తంబెళ్ళ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజంపేట మండల పరిధిలోని పోలీ గ్రామంలో టీడీపీ నుంచి వైసీపీ లోకి సుమారు 30 కుటుంబాలకి చెందిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించడం జరిగింది.పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ కిచ్చయ్య గారి రామ చంద్రయ్య, కొట్టం రమణ, జయరాం, బంకు రమణ, రెడ్డయ్య, ఊటుకూరు కృష్ణయ్య, చింతమాను సుబ్బరాయుడు, రమణ, చలపతి, నరేష్, నరసింహ తదితరులు పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అప్పారాజుపేట సర్పంచ్ కమలాకర్, సుబ్రహ్మణ్యం రెడ్డి, పోలి వేణుగోపాల్ రెడ్డి, మహేష్ రాజు, ప్రసాద్, విష్ణు వర్ధన్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల పవన్ కుమార్ రెడ్డి ని కలసిన జానపద కళాకారులు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కు సంపూర్ణ మద్దతు. జానపద కళాకారుల కు సముచితంగా సముచిత స్థానం కల్పిస్తామని హామీ.



మదనపల్లి మే 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి ని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున జానపద కళాకారులు కలిశారు. బుధవారం జరిగిన సమావేశం లో జానపద కళాకారుల సమస్య లను మల్లెల పవన్ కుమార్ రెడ్డి తెలుసుకొని అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. త్వరలో జరగ బోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా తనకు హస్తం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జానపద కళాకారులు స్పందిస్తూ మదనపల్లి నియోజకవర్గంలో కళాకారుల జీవన పరిస్థితులు గురించి అవగాహన కలిగిన మల్లెల పవన్ కుమార్ రెడ్డి విజయానికి తమ సంపూర్ణ మద్దతు అందిస్తామని ప్రకటించారు. అనంతరం మల్లెల పవన్ కుమార్ రెడ్డి స్పందిస్తూ కళాకారుల సేవలను ఎప్పటికి గుర్తించడం తో పాటు వారిని సమచిత స్థానం కల్పించి తగిన గుర్తింపు అందిస్తామని చెప్పారు. జానపద కళాకారులకు ఎలాంటి సమస్యలున్న వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 13 వ తేది జరిగే ఎన్నికల్లో తనను ఈ వి యం లో క్రమ సంఖ్య 3 పైన బట్టన్ నొక్కి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అన్నమయ్య ప్రాజెక్టు దిగువ గ్రామాల్లో సుగవాసి ఇంటింటి ప్రచారం

### బాధితులందరినీ ఆదుకుంటామని భరోసా



రాజంపేట.మే.8 (తరణం ప్రతినిధి)రాజంపేట మండలం అన్నమయ్య ప్రాజెక్టు దిగువ గ్రామాలైన శేషమాంబ పురం అగ్రహారం, మందపల్లి, పులపుతూరు, బగ్గిడిపల్లె చింతలకోన తదితర గ్రామాల్లో బుధవారం రాజంపేట అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుగుల పెంచలయ్య, పోలీ వెంకటసుబ్బారెడ్డి, గీతాంజలి విద్యాసంస్థ అధినేత ఎస్వీ రమణ, అద్దేపల్లి ప్రతాప్ రాజు, కొండా శ్రీనివాసులు, కొండూరు శరత్ కుమార్ రాజు, అనసూయమ్మ, పసుపులేటి శేఖర్, అంకాల ప్రసాద్, డాక్టర్ నవీన్, దొరబాబు, మధురాజు, మల్లికార్జున రాజు రవి రాజులతో పాటు బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఇంటింటికి వెళ్లి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థికి కమలం పుష్పం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 50 ఏళ్లకు పింఛను మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు, ఆడబిడ్డ పథకం కింద 1500 రూపాయలు తోపాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ తల్లికివందనం పథకం కింద ఒక ఇంట్లో ఎంతమంది చదువుకుంటూ ఉంటారో అంతమందికి ఒక్కొక్కరికి 15000 చొప్పున అందజేసి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా అందించి పేద బడుగు బలహీన వర్గాల వారిని అన్ని విధాల ఆదుకుంటారని చెప్పారు. అదేవిధంగా అన్నమయ్య ప్రాజెక్టు బాధితులకు ఇల్లు నిర్మించడంతోపాటు వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరహారాన్ని అందజేసి అన్ని విధాల ఆదుకొని ప్రాజెక్టును పునర్నిర్మిస్తామని ఈ సందర్భంగా అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులకు గట్టి భరోసా ఇచ్చారు. దీంతో ప్రాజెక్టు బాధిత గ్రామాల ప్రజలందరూ కూటమి పార్టీల కు మద్దతు తెలుపుతున్నామని ముక్త కంఠంతో తెలిపారు.

# పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి..!

### -రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు





కడప, మే 08 (తరణం బ్యూరో)జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబందించిన పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా.. ఎన్నికల సన్నద్దత, ప్రవర్తనా నియమావళిపై జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటికే నామినేషన్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఎన్నికల అధికారులకు, సిబ్బందికి రెండవ దశ శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. శుక్రవారం సా|| 5.00 లకు నిర్వహించే పొలిటికల్ ప్రతినిధుల సమావేశానికి జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హాజరవుతున్నారని.. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చున్నారు. శనివారం సా|| 4.00 గంటలకు పొలిటికల్ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తామన్నారు.జిల్లాలోని మొత్తం 2035 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులతో పాటు ఎన్. సి.సి., స్కౌట్ గైడ్ ల సేవలను వినియోగించడం జరుగుతుందన్నారు. గుర్తించిన క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఫోర్స్ భద్రతతో పాటు.. వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల డిఫెక్టులో ఉన్న ఈవిఎం మిషన్లను కలెక్టరేట్ లోని ఈవిఎం గోడౌన్ కు చేర్చి.. తిరిగి ర్యాండమైజేషన్ ద్వారా కండిషన్ లోవున్న ఈవిఎం లను ఆయా కేంద్రాలకు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలోని ఒక్కో నియోజకవర్గానికి సరిపడా 20 ఈవిఎం మిషన్లను అధనంగా రెండింటిని సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని అన్ని నియోజకవర్గాల్లోని పోస్టల్ బ్యాలెట్ బాక్సులను ఆయా ట్రెజరీల్లో భద్రపరచడం జరిగిందన్నారు. ఇతర జిల్లాల్లో బ్యాలెట్ బాక్సులను కూడా ఈ నెల 10వ తేదీ లోపు తీసుకువచ్చి... ప్రత్యేక వీడియో, ఫొటోగ్రఫీ నిఘాలో పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సమక్షంలో 11న జిల్లా స్ట్రాంగ్ రూమ్ కు చేర్చడం జరుగుతుందన్నారు.కమిషనింగ్ ప్రక్రియ తర్వాత సింబల్ లోడింగ్ మిషన్ ను డిఆర్వో ఆధ్వర్యంలో భద్రపరచడం జరుగుతుందన్నారు. 13న పోలింగ్ తర్వాత 14వ తేదీన ఈవిఎం బ్యాలెట్ బాక్సులను జిల్లా స్ట్రాంగ్ రూమ్ కు చేర్చడం జరుగుతుందన్నారు.టింగ్ రోజుకు 48 గంటల ముందు (శనివారం సాయంత్రం 5 గం||) నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభం అవుతుందన్నారు. 144 సెక్షన్ అమలు, బరిలో ఉన్న అభ్యర్థులపై ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందన్నారు.ఎంసిసి అమలులో భాగంగా... ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, ఎక్స్పెండేచర్డెచర్ మానిటరింగ్ తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నాయన్నారు. .. షాడో అబ్జర్వేషన్ కూడా 24/7 నిరంతర నిఘా నిర్వహించడం జరుగుతుందన్నారు. సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అంతా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సచివాలయ వలంటీర్ల సేవలను ఎక్కడ వినియోగించడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే బిఎల్ఓల ద్వారా ఓటరు స్లిప్పులను, ఓటరు గైడెన్స్ పత్రాలను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సంసిద్ధతకు సంబందించిన అన్ని పనులను ఈ నెల 10వ తేదీ నాటికి పరిసమాప్తం చేయడం జరుగుతుందన్నారు. ఓటింగ్ సమయంలో రాజకీయ పార్టీల తరపున పోలింగ్ కేంద్రంలో హాజరయ్యే ఏజెంట్లు గానీ, పార్టీ తరపు లేదా ఎవరైనా సరే.. ఏవిఎంలను డిస్ట్రబ్ చేసే చర్యలకు పాల్పడితే.. చట్టపరమైన శిక్షకు గరవ్వడమే కాకుండా రాజకీయ భవిష్యత్తును శాస్వితంగా రద్దు చేయడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిర్ణీత దూరంలో ఓటర్లకు కానీ, పార్టీల ఏజెంట్లకు కానీ, పోలింగ్ సిబ్బందికి కానీ.. మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. సెల్ ఫోన్లు భద్రపరిచే కౌంటర్లు వుండవని.. ఈ విషయాన్ని గమనించి.. పోలింగ్ కేంద్రానికి మొబైల్ ఫోన్లు తీసుకురావద్దన్నారుజిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల్ యాప్ ద్వారా, లేదా కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 లేదా కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ టీం, తదితర టీముల సభ్యులందరూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా సూచనలిస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాకేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు.. సంబందిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# నేడు రాజంపేటకు సీఎం జగన్ రాక

### బహిరంగ సభను విజయవంతం చేయాలి
### ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి



రాజంపేట మే 8 (తరణం ప్రతినిధి)సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 9వ తేదీ గురువారం రాజంపేటకు రానున్నట్లు రాజంపేట వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం మూడు గంటలకు రాజంపేట పాత బస్టాండ్ లో నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని గత ఐదేళ్ల లో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించి అభివృద్ధి చేసిన వారికి ఓట్లు వేయాలని ప్రజలను కోరనున్నారని చెప్పారు. కావున రాజంపేట పార్లమెంటు అసెంబ్లీ నియోజవర్గం పరిధిలోని వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తలసీమియా భాదితులు కు ఉచితంగా రక్తదానం

### -రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు హేన్రీ డోనెంట్ జయంతి వేడుకలు




కడప సెవెన్ రోడ్స్ మే 08 (తరణం విలేకరి)ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సము మరియు రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హేన్రీ డోనెంట్ జన్మదినోత్సవం సందర్భంగా డోనెంట్ హేనరీ చిత్ర పటానికి స్పెషల్ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి పుష్ప మాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ రక్త దాతలను , సేవా వాలంటీర్లను సమకూర్చుటలో హేన్రీ గారి కృషిని గుర్తించి వారికి నోబెల్ బహుమతి ఇచ్చారు అని అన్నారు.రక్త దాన ఆవశ్యకత గురించి తెలియ చేస్తూ, పకృతి వైపరీత్యాలలో రెడ్ క్రాస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొనాలని కోరారు .మున్సిపల్ కార్యాలయం దగ్గర సంధ్యా సర్కిల్ కు చేరువలో బాటసారులకు దాహం తీర్చుట కొరకు మజ్జిగ , మినరల్ వాటర్ పంపిణి నిర్వహించారు. మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామ చంద్రా రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. స్పెషల్ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి 70 వ పర్యాయం రక్త దానం చేశారు .రెడ్ క్రాస్ సొసైటీ ఆఫీస్ లో సేకరించిన రక్త యూనిట్లు తలసీమియా భాదితులు కు రిమ్స్ హాస్పిటల్ ద్వారా ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ యశస్వి, సీనియర్ న్యాయవాది జె ప్రభాకర్ , సిబ్బంది , రెడ్ క్రాస్ సభ్యులు వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీవీ జగనేశ్వర రెడ్డి

కర్నూల్ మే 08 తరణం బ్యూరో గొనెగండ్లా మండలం గాజులదిన్నె గ్రామంలోని మన ఊరు - మన బి వి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి పర్యటించారు. ప్రతి గడప గడప తిరుగుతూ బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ ద్వారా అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అవినీతికి - అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలలో, అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన వైసిపి పార్టీని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని, రాబోయే ఎన్నికల్లో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రావాలంటే, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవాలన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఎస్సీ ,బీసీ, మైనారిటీలకు అండగా నిలుస్తూ వారి అభివృద్ధికి పాటుపడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం.తెలుగుదేశం ప్రభుత్వంలో మైనార్టీలకు పెళ్ళికానుక అందించే వాళ్ళం, కానీ వైసీపీ ప్రభుత్వం మైనార్టీ సోదరులకు ఇచ్చే పెళ్లి కానుక కూడా రద్దు చేసిన నీచుడు జగన్ రెడ్డి.



ఆనాడు చంద్రబాబు నాయుడు గారి హయాంలో తెలుగుదేశం ప్రభుత్వంలో రంజాన్ పండుగ సందర్భంగా, ముస్లిం సోదరులందరికీ రంజాన్ తోఫా ఇచ్చేవాళ్ళం, కానీ ఈ సైకో జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వకుండా అడ్డుకట్ట వేసిన నీచుడు జగన్ రెడ్డి. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీలకతీతంగా, కులాల అతీతంగా బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ ద్వారా అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు.

# టిడిపి జిల్లా కార్యదర్శిగా చలపతి నాయుడు

### పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి



కడప మే 08 (తరణం విలేకరి)రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం కడప నగరానికి చెందిన మన్యం చలపతి నాయుడు ను కడప జిల్లా కార్యదర్శిగా నియమించామని కడప జిల్లా పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు నియామక పత్రాన్ని కడప తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా చలపతి నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశంలో పనిచేస్తున్నందుకు నాకు మంచి గుర్తింపు వచ్చినదని అన్నారు. నాకు సహకారం అందించి న మాజీ కార్పొరేటర్ బండి బాబు కు చెన్నం శెట్టి మురళికి కృతజ్ఞతలు తెలిపారు.

# తలసీమియా పిల్లల కొరకు రక్తదానం

### -కడప టౌన్ బుక్స్ అండ్ స్టేసనేస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో



కడప సెవెన్ రోడ్స్ మే 08 (తరణం విలేకరి) రిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో ప్రతి సంవత్సరం తలసీమియా పిల్లల కొరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని కడప టౌన్ బుక్స్ అండ్ స్టేజనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అన్నారు. తల సీమియాతో బాధపడుతున్న పిల్లల కొరకు రక్తదానం నిర్వహించడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా చేస్తున్నామని అన్నారు ఈ సంవత్సరం కూడా 32 యూనిట్లను రక్తం సేకరించి రిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో తలసీమియా పిల్లల కొరకు ఇచ్చామని అన్నారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# మే 9వ తేదీన చాంద్ ఫిరా గుంబద్ దర్గా నషాన్ ఉత్సవాలు



కడప సెవెన్ రోడ్స్ మే 08 ( తరణం విలేకరి) కడప నగరం రహమతుల్లా విధి లో వెలసివున్న చారిత్రాత్మకమైన చాంద్ ఫిరా గుంబద్ దర్గా నషాన్ ఉత్సవాల కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదీన గురువారం రాత్రి ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ దర్గా ముతవల్లి అమీరున్నిసా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దర్గా ఆవరణంలో జెండా నషాన్ ఉత్సవాలు నిర్వహించి, ఫాతెహా చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తాదులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున భక్తులు, ముస్లిం ప్రజలు, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతము చేయాలని కోరారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.